Regd. No.
H. NL. 88
సంపుటి: 56
సంచిక: 19

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

10-5-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# రాజీవ్‌తో రామారావు రాజీ?

## 'భారతదేశం' విరమణకు కౌన్సిల్ రద్దు పణం?

మా హైదరాబాదు విలేఖరి

కేంద్రంతో నిరంతరం ఘర్షణపడే తన అలవాటును మానుకొని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి దేషతతుగా లొంగిపోయారని రాష్ట్ర రాజకీయ వర్గాలలో బాహాటంగా వదంతులు వినిపిస్తున్నాయి. ప్రధానితో కుదుర్చుకున్న అవగాహన ప్రకారం భారతదేశం పార్టీ స్థాపనకు శ్రీ రామారావు స్వస్తిచెప్పక తప్పలేదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు. భారతదేశం పార్టీకి జాతీయ ప్రతిపక్ష నాయకత్వం వహించి మద్దతు లభించకపోవడం, ఎన్నికలైపోయిన తర్వాత కేంద్రాన్ని అదేపనిగా విమర్శించడంవల్ల బావుకునేదేమీ వుండదని భావించడంవంటి కారణాల మూలంగా ముఖ్యమంత్రి ప్రధానితో రాజీపడ్డారని అంటున్నారు. పంజాబ్ సమస్య పరిష్కారానికి ధైర్యంతోకూడుకున్న నిర్ణయాలను తీసుకుంటూ దేశప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న శ్రీ రాజీవ్ గాంధీని వ్యతిరేకిస్తే ప్రజల్లో తనపైవున్న సానుభూతిపోయి అప్రతిష్ఠ వస్తుందేమోనని శ్రీ రామారావు భయపడటం ఇందుకు మరొక ముఖ్యకారణంగా చెబుతున్నారు.

భారతదేశంపార్టీ స్వరూప స్వభావాలు ఎలావుండాలో తికమకపడుతున్న ముఖ్యమంత్రికి పార్టీ ఏర్పాటువల్ల పెద్దగా ఆసక్తిలేదని, కేంద్రాన్ని బ్లాక్‌మెయిల్ చేయడానికి పార్టీ ఏర్పాటుగురించి పదే పదే ప్రకటనలు గుప్పిస్తున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఈసంగతి గుర్తించని కాంగ్రెస్ (ఐ) అధిష్టానవర్గం నాయకులు పంజాబ్‌వంటి చిక్కుసమస్యలను పరిష్కరించటంలో కేంద్రం తలమునకలుగావున్న ప్రస్తుత తరుణంలో రామారావు 'భారతదేశం' పార్టీని ఏర్పాటుచేస్తే అది పార్టీకి ఇబ్బంది కలిగించేదిగా వుంటుందేమోనని భయపడుతున్నారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ నాయకుల ఈ బలహీనతను పసికట్టిన ముఖ్యమంత్రి తెలివిగా ప్రవర్తించి తాను భారతదేశం పార్టీని ఏర్పాటు చేయనని కేంద్రంతో ఇకముందు సహకరిస్తానని ప్రధానితో చెప్పారని తెలిసింది. ఇందుకు బదులుగా కేంద్రం తనకు సహకరించి ప్రజలకు తాముచేసిన వాగ్దానాల అమలుకు ఉదారంగా తోడ్పడాలని, కౌన్సిల్‌ను రద్దుచేయాలని ఆయన కోరినట్లు తెలుస్తున్నది. ఢిల్లీలో ప్రధానితో అవగాహన కుదిరినందువల్లనే ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు వచ్చి భారతదేశంపార్టీ ఏర్పాటు వాయిదాపడిందని ప్రకటించారని భావించవచ్చు. ఆతర్వాత కౌన్సిల్ రద్దుగురించి కూడా పరిశీలిస్తామని ప్రధాని తనకు హామీయిచ్చారని ప్రకటించి రద్దుతీర్మానాన్ని తిరిగి ఆమోదించేందుకు గతనెల 30 తేదిన అసెంబ్లీ సమావేశాన్ని ముఖ్యమంత్రి హడావుడిగా ఏర్పాటుచేయడం గమనించవలసిన అంశం.

కౌన్సిల్ ముఖ్యమంత్రి పక్కలో బల్లెంగా మారిందని ప్రతిపక్షాలన్నింటిని తెలివిగా కలుపుకుని కౌన్సిల్‌లో కాంగ్రెస్(ఐ) ప్రభుత్వంపై చేసేదాడులవల్ల తన గ్లామర్ దెబ్బతింటున్నదని భావిస్తున్నందువల్లనే దానిని ఏదోరకంగా వదిలించుకోవాలని ముఖ్యమంత్రి [illegible] పడుతున్నారు. అయితే కాంగ్రెస్ (ఐ) నాయకులుమాత్రం శాసనమండలిలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) ప్రతిష్ఠ మరింత దెబ్బతింటుందని వాదిస్తున్నారు. అసెంబ్లీలో తెలుగుదేశానికి మెజారిటీ వుండటం, అక్కడి ప్రతిపక్షాలన్నీ ఆ పార్టీ దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి వుండడంతో కాంగ్రెస్ (ఐ) ఏకాకిగా మారి ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతను నిర్వహించలేకపోతున్నదని, ఆ కారణంగా కౌన్సిల్ అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ (ఐ) నాయకుల వాదనలసారాన్ని గుర్తించినప్పటికీ, కౌన్సిల్ రద్దును తిరస్కరిస్తే, శ్రీరామారావుదానిని ఒకసమస్యగా చేసి ప్రయోజనం పొందుతారని, అందువల్ల రద్దుచేసి తీరాలని అనుకుంటున్నట్లు తెలిసింది. అయితే బయటికి ఈ కారణం చెబుతున్నప్పటికీ శ్రీ రామారావు తనతో చెప్పిన మాటలకు ఎంతవరకు కట్టుబడివుంటారో తేల్చుకోడానికి పరీక్షగా కౌన్సిల్‌ను రద్దు చేయాలనికూడా ప్రధాని అనుకుంటున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ రామారావు ప్రధానితో రాజీపడిన వైనం గురించి ఇటు ప్రధాని కార్యాలయంలోను, అటు ప్రతిపక్షనాయకుల శిబిరాల్లోనూ చెప్పుకుంటున్నారు: ఎట్టి పరిస్థితులలోకూడా శ్రీ రామారావు విశ్వసించడానికి వీలులేని వ్యక్తి అని ప్రధాని వ్యాఖ్యానించారని ఒక ప్రముఖ ఎం. పి అన్నారు.

○ ○ ○

కౌన్సిల్ రద్దు చేయడానికే ప్రధాని నిర్ణయానికివస్తే దానికి ఆయన అంతరి కాంగ్రెస్ నాయకులను ఒప్పించగలడా? రద్దు ప్రభావం రాష్ట్రంలో కాంగ్రెస్ మీద, కాంగ్రెస్‌వాదులమీద ఎట్లా వుండబోతుంది? ఈ ప్రశ్నలనుగూర్చికూడా రాజకీయవర్గాలలో తీవ్రమైన చర్చ జరుగుతున్నది.

కౌన్సిల్ రద్దుకు కేంద్రం నిర్ణయం తీసుకోవడమంటూ జరిగితే కౌన్సిల్‌లోని కాంగ్రెస్ సభ్యులందరూ మూకుమ్మడిగా ముందుగానే తమ రాజీనామా పత్రాలను కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పించవచ్చునని వచ్చినవార్త కాస్త కలవరాన్నే రేపింది; ఈసమస్యపై కాంగ్రెస్‌వాదులలోని అసంతృప్తి ఆగ్రహం, కౌన్సిల్ సభ్యులు తమరాజీనామా పత్రాలను బెదరింపుగా కాంగ్రెస్ అధ్యక్షునికి కాకుండా, నిరసనగా నేరుగా ఛైర్మన్‌కే పంపవచ్చునని చెలరేగిన పుకార్లు మరింత ఆందోళన కల్గించాయి. ఈపనే జరిగితే అది ప్రత్యక్షంగా ప్రధానిమీద! కాంగ్రెస్ అధిష్టానవర్గం మీద తిరుగుబాటే అవుతుంది. కాని కౌన్సిల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ రోశయ్యకాని, రాష్ట్ర కాంగ్రెస్ నాయ

—కొరవ 6వ పేజీలో




రాజీయా? రాజకీయమా?

### కార్యదర్శులు

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శులుగా కృష్ణ జిల్లాపరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావును; మాజీ మంత్రి శ్రీ ఎన్. అమరనాథరెడ్డిని అధ్యక్షుడు శ్రీ వెంగళరావు తీసుకుంటున్నారని తెలుస్తున్నది.

దీన్నిబట్టి వెంగళరావు వైఖరి అన్నివర్గాలకు, అందరు నాయకులకు అనుకూలంగా వుంటుందా అనిపిస్తుంది.



# జనార్దన రెడ్డి అధ్యక్షుడైతే జి.కాం.స్థాయి పెరుగుతుంది

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యవర్గం మారింది కాబట్టి, జిల్లా కాంగ్రెస్ కమిటీలుకూడా కొత్తవి ఏర్పడాలి. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంగళరావు ఈ విషయంలో అప్పుడే తన అభిప్రాయాన్ని ప్రకటించారుకూడా. పదవి చిన్నదనుకోకుండా మాజీమంత్రి స్థాయి నేతలు ఈ పదవిని చేపట్టటకు సిద్ధపడాలని ఆయన కోరారు.

నెల్లూరులో క్రితం మన జిల్లా కాంగ్రెస్ కు సంబంధించి ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ-ఈసమయంలో పదవిచిన్నదనుకోకుండా జి. కాం. అధ్యక్షతను శ్రీ జనార్ధనరెడ్డి చేపడితే బాగుంటుందని, జిల్లాలో కాంగ్రెసువాదులందరిని సమీకరించి సంఘటితపరచగలిగినసైర్యశక్తి ఆయనొక్కరేనని శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి వెలిబుచ్చారు. అయితే తన ఈ అభిప్రాయాన్ని జనార్ధనరెడ్డికో ప్రస్తావించ

**మా రాజకీయ పరిశీలకుడు**

దానికి ఆయన సందేహించారు; చిన్నపదవిని స్వీకరించమనికోరి తనను చిన్నబుచ్చుతున్నారని జనార్ధనరెడ్డి ఏమైనా అనుకుంటారేమోనని గునుపాటి అన్నారు.

గునుపాటి ఒక్కరేకాదు; జిల్లాలో అందరూ కాంగ్రెస్ అధ్యక్షతను జనార్ధనరెడ్డి చేపట్టాలని గట్టిగా కోరుకుంటున్నారు; కాని పిల్లి మెడకు గంటకట్టేదెవరన్నట్లు, తమ అభిప్రాయాన్ని జనార్ధనరెడ్డి ముందు వెలిబుచ్చడానికి అందరూ వెనుకాడారు. ఎవరి సంగతో ఎందుకు జనార్ధనరెడ్డికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్ష పదవి అంటే ఆయన్ను న్యూనత పరచినట్లుగా వుంటుందేమోనని మొదట్లో ఈ పరిశీలకుడుకూడా భావించాడు. కాని పునరాలోచనలో అటువంటి అభిప్రాయం పొరపాటనే విశ్వాసాభిప్రాయం దృఢంగా కలిగింది. ఎవరు ఎంత పెద్ద పదవికి

—కొనవ 10 వ పేజీలో

## పినాకిని తీరం

### సర్వప్రియుడు

### జి. వి. రమణయ్య

'ఆంధ్రజ్యోతి' జిల్లావిలేఖరి శ్రీ జి. వి. రమణయ్యకు 7 తేది షష్టిపూర్తి జరిగింది. షష్టిపూర్తి జరగటం విశేషం కాదు, ఆ ఉత్సవాన్ని జర్నలిస్టులే జరపడం విశేషం. ఏమిటి ఇందులో విశేషమంటారా? ఈర్ష్యాసూయలు, ద్వేషానలాలు, సంకుచితత్వాలు మూర్తీభవించిన మహనీయులము జర్నలిస్టులమైనమేము. అసూయకు, ద్వేషానికి ఇతరులకైతే ఏదైనా కారణం కావాలి, నిష్కారణంగా, నిర్హేతుకంగా అసూయను వెళ్ళగక్కగలిగిన, ద్వేషాన్ని ప్రదర్శించగలిగిన వరాన్ని దైవం జర్నలిస్టులమైనమాకే ప్రసాదించినట్లున్నాడు. అటువంటి జర్నలిస్టులు ఒకపాటి జర్నలిస్టు షష్టిపూర్తి మహోత్సవాన్ని జరిపారంటే వృత్తివిశేషం కాదు; మహాగొప్ప విశేషమని నా అభిప్రాయం. నెల్లూరు జర్నలిస్టు మిత్రుల విశాలదృక్పథానికి, ఔదార్యగుణానికి హృదయపూర్వకంగా జేజేలు చెప్తున్నాను.

ఈ గొప్పతనం జర్నలిస్టులకంటే, శ్రీ జి. వి. రమణయ్యదనే చెప్పాలి. అతను వివాదరహితుడు, సర్వప్రియుడు స్నేహపాత్రుడు, వినయశీలుడు; అభిమానించడం, ఆప్యాయతను ప్రదర్శించడం, గౌరవ మర్యాదలతో వ్యవహరించడం తప్ప మరోవిధంగా ప్రవర్తించడం అతనికి తెలియదు. అతన్ని ద్వేషించాలన్నా మీరు ద్వేషించలేరు; అతన్ని కూలదోయాలన్నా కూలదోయలేరు; తనతో నేను హాయిగా సౌహార్దంగా తప్ప మరోవిధంగా వుండలేరు. రమణయ్యలోని అనితరసాధ్యమైన ఆ సర్వామోద స్వభావమే నెల్లూరు జర్నలిస్టుల చేత షష్టిపూర్తి జరిపించింది అనడం సరిగా వుంటుందేమో;

రమణయ్య నాకు మూడున్నర దశాబ్దాల మంచి మిత్రుడు; ఆయనది జనావృతిక జనామోద ప్రాతినిధ్యం; నాది ఒక చిన్నపత్రిక అనుబంధం, అయినా ఆ స్నేహానుబంధం ఈనాటివరకు అట్లనే కొనసాగుతున్నది. గూడూరులో జనాలా రమణయ్య అంటే, వారెవరైనా కావచ్చు, ఏరంగానికైనా చెందనీ, పత్రికావిలేఖరి రమణయ్యగానే పసికిడ్తకు కూడా ఎరుక. గూడూరు జనజీవితంతో రమణయ్య జీవితం అంతగా పెనవేసుకొనిపోయింది. ఇటీవల సంవత్సరాల్లో గూడూరును తన తనయులకప్పగించి, తన కార్యరంగాన్ని నెల్లూరుకు మార్చుకొని పట్టణ స్థాయినుండి జిల్లా స్థాయికి ఎదిగాడు.

రమణయ్యకు చిన్నపెద్ద తేడాలేదు; పోలీస్ కానిస్టేబుల్ దగ్గరకు ఎంతచొరవగా పోగలడో, ఇండియా ప్రెసిడెంటువద్దకూ అంతజోరుగానే పోగలడు. 1951-52 నాటి సంగతి. నీలం సంజీవరెడ్డిగారు కోటకువచ్చారు; బెజవాడ గోపాలకృష్ణారెడ్డిగారికి గూడూరు కాంగ్రెస్ అధ్యక్షత్వం ఇప్పించడానికి ఏర్పాటైన కార్యక్రమం అది. రమణయ్య, నేను విలేఖరులుగానే పోయాము; ... సంతరం నేనేమో కాస్తదూరంగానే కూర్చున్నాను; రమణయ్యమాత్రం ఒక నమస్కారబాణంవేసి ... లాగాపోయి ప్రక్కనే ఆసీనుడై సంజీవరెడ్డిగారిని మాటలలోకి దింపాడు. సల్లా రెడ్డిగారింట్లో జరిగిన ఈసన్నివేశం ఈనాటికి నాకు బాగాగుర్తు. రమణయ్య చొరవనుగూర్చి చెప్పడానికి ఈ సంఘటన ప్రస్తావించవలసివచ్చింది. సభ్యత, నమ్రత, నమస్కారం రమణయ్య విజయాయుధాలు.


రమణయ్య విలేఖరి జర్నలిస్టుకాదు, విలేఖరికూడా జర్నలిస్టుఅంటే నాకు అభ్యంతరం లేదు. నిజమే, రమణయ్య పత్రికారంగానికివచ్చినప్పుడు విలేఖరి నిర్వర్తించవలసిన ధర్మాలువేరు; ఇప్పటికార్యకలాపాలు వేరు. తల్లక్రిందులుగా మారుతున్నది. అనాడు విలేఖరి వార్తను వార్తగానే వ్రాసిపంపేవాడు; ఈనాటి విలేఖరి వార్త వెనుకవున్న కథను కూడా కలిపి వ్రాయాలి; అంటే అనాటి విలేఖరి వివాదరహితుడుగా వుండటానికి వీలుం

—కొనవ 10వ పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

## నెల్లూరు ఎ. డి. బి. ముందు స్త్రీల పికెటింగ్



నెల్లూరు ఎ డి బి ఉద్యోగుల పతిమయం మేనేజరు కృష్ణారెడ్డి, పశుగా ఆఫ్వార్డి సి. చిన్నమ్మగార్లు బ్యాంకుపోవలను కోటంరా 6 లే బ్యాంకు ఉద్యోగుల భార్యాబిడ్డలు పికెటింగు చే అరెస్టయ్యారు- చిత్రంలో ఎడమనుండి వరుసగా- ఎం. జె. గారమ్మ (ఉద్యోగిని). డి. కృష్ణవేణి ఎం. రాజేశ్వరమ్మ, ఎం. రాజేశ్వరి. చిన్నమ్మ ఎల్. విజయలక్ష్మి. అరెస్టయినవారిని బ్యాంకి మాజీ అధ్యక్షుడు దామోదరుపై విడుదల చేయించారట;

### నెల్లూరుముచ్చట్లు
(6వ పేజీ తరువాయి)

వసూళ్ల విషయంలో పేచీ వచ్చింది. సాధారణంగా వారు మామూ గా చెల్లించే ప్రకారంగో ఆదాయుగలిస్తామన్నారువ్యాపారులు; మార్కెట్‌లోకి వచ్చే ప్రతిబస్తాకు రూపాయవంతున వసూలుకావాలన్నారు కాంట్రాక్టరు, రాజీ కుదరక పట్టుదలలు పెరిగి, కొట్లాటల వరకు పోయారు. మధ్యలో, పోలీసు దుందుడుకు తనంవల్ల లాఠీఛార్జికూడా జరిగింది; వితనవగా 2 తేది మార్కెట్ మూసివేశారు.

చిన్నా ఎస్. పి. జోక్యంచేసుకుని ఒక రాజీ ప్రతిపాదన చేశారట దాని ప్రకారం ప్రతి మూటకు రూపాయ లెక్కన వసూలుచేసి, మునిసిపల్ ఖజానా జమచేసేటట్లు, ఈ వివాదంలో ఇరు పక్షాలు హైకోర్టుకు వెళ్ళినందువల్ల ఆ తీర్పు ఎట్లావస్తే అప్రకారం డబ్బు పంపిణీ చేసేటట్లు ఒప్పందం కుదిర్చారట, మార్కెట్ 4 తేదినుంచి తిరిగి నడిచేస్తూంది.

### అధికారవర్గం

మృదుస్వభావి, చిత్తశుద్ధితో వుద్యోగ ధర్మాలను నిర్వర్తించే విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. బలరామరెడ్డి మహారాష్ట్ర రూరల్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్గా. మేనెల్లో జరుగా పోతున్నారు.

బలరామరెడ్డిగారు నెల్లూరులో జె.ఇ.గా, ఎస్ ఇ గాకూడా పనిచేశారు. మంచి అధికారిగనుక ఎంక్తివిటీ బోర్డు పోగొట్టుకొంటున్నది.

○ ● ●

క్రొత్త జాయింటు కలెక్టరు శ్రీ పి. దయాచారి 7 తేది మంగళవారం చార్జి తీసుకున్నారు.

దయాచారి యువకుడు, రుచి ఎట్లా వుంటుందో చూద్దాం!

### నీటిమట్టం

10 తేది—

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 12.7 అ. |
| ఏర్పేడు ,, | 2.8 అ. |
| నెల్లూరుచెరువు | 11.7 అ. |

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1240-00 |
| ఐ. ఆర్. 20 | ,, | 1230-00 |
| 2608 | | 1200-00 |

### జిల్లా వార్తలు
(5వ పేజీ తరువాయి)

దీనికి ప్రోత్సాహంగా పంచాయితీకి 500 రూపాయల బహుమతిస్తారు. సమితి స్థాయిలో కమపర్తిపాడు. పొదలకూరు. ఇందుకూరుపేట పిడ్డపకం, కొండమీద కొండూరు. సంగం, వింజమూరు. చెన్నాయపాలెం, కయ్యూరు, తడ, పూడూరు అగ్రహారం, నెల్లటూరు. పంచాయితీలు ఉత్తమ బహుమతులు అందుకున్నాయి, వీటికి 200 రూపాయల లెక్కన బహుమతులిస్తారు.

ఉత్తమ పంచాయతీల ఎంపికకు అనుసరిస్తున్న విధానం బూజుపట్టిపోయింది; ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దాన్ని మార్పుచేయకుంటే, యీ బహుమతులే నిరర్థకమౌతాయి.

### ముత్తుకూరు వార్షికోత్సవం

తెవిదెన్సియల్ స్కూలు వార్షికోత్సవం ఇటీవల జరిగింది, కలెక్టర్ కుమారి కె. సుజాతారావు అధ్యక్షతించారు. సాంఘిక సంక్షేమశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ జగన్నాథరావు. ప్రిన్సిపల్ శ్రీమతి డి. ఎ. శాంతకుమారి, శ్రీ డి. మోహనరావు. కుమారి ఎ నిర్మల తదితరులు మాట్లాడారు, స్కూలు నిర్వహణ బాగుందని మెచ్చుకున్నారు కలెక్టరుగారు. ప్రిన్సిపల్ ఎవరోగాని ధన్యురాలు.

### కాపీల్లో కానిస్టేబిళ్ళు

కంచే చేనుమేస్తే దిక్కెవరు? కాని స్టేబిళ్ళే కాపీలు అందిస్తే కాపీ దేనికి?

కావలి టౌనుకు చెందిన ఒక కేంద్రంలో మొన్న 10 తరగతి పరీక్షలలో ఇద్దరు కానిస్టేబిళ్ళు బయటనుంచి చిట్టీలు తెచ్చి, విద్యార్థులకు అందించారట. ఒక అయ్యవారు వారిని నివారించబోతే సేను పెట్టి కొట్లో తోస్తామని బెదిరించారట, ఈలోగా తనిఖీ అధికారులు రావడంతో పోలీసు దొరలు దొరికి పోయారట. కాని స్టేబిళ్ళ చేతిలో చిట్టీలతోపాటు 5 రూపాయల నోట్లుకూడా వున్నాయట. ఇదీ సంగతి. అయితే వీరిపై ఏచర్యా తీసుకున్నట్లులేదు.

ఇదిట్లావుంటే. కావలి టౌనులో మొత్తంమీద 22 మంది విద్యార్థులను కాపీలు కొట్టినందుకు డిబార్ చేశారు.


**St. Peter's High School**
Ranganayakulapet, NELLORE.
Happy to start English Medium Section in
**VIII th CLASS**
(Recognised) from June 1985. Please contact the Headmaster immediately for admission.
M. VENKATADRI, M. A., B. Ed.,
Headmaster.






ఫోన్: 5428
డీలర్:
సేల్స్ మరియు సర్వీస్
స్టీరియో సౌండ్స్
ఇండియన్ బ్యాంకు ఎదురుగా
ట్రంకురోడ్డు-నెల్లూరు.



కోళ్ళఫారమునకు సిమెంటు రేకులు
**అమ్మబడును**
మా వద్ద వెయ్యికోళ్ళ ఫారమునకు సరిపడు 'రాంకో' కంపెని సిమెంటురేకులు. తాటిబద్దలు, ఇతర సామాన్లు అమ్మకమునకు గలవు
వివరములకు :
కె. ప్రభాకర్
కాంతినగర్-కోవూరు ఫోన్: 8301



లియోనార్డ్ కొనండి - నిశ్చింతగా వుండండి!
Mfd.: **Kelvinator of India**
286 లీటర్స్ - 165 లీటర్స్

**Leonard**
keeps families happy the world over.



- World-class compressor built to last
- Perfectly balanced refrigeration system which saves 25% in power cost
- Ingenious defrost system on 165 & 286 litres
- 5 trouble-free models — 65, 90, 136, 165 & 286 litres

Leonard
Since 1881. Trusted the world over.
Another quality product from BLUE STAR
Available at:

అథరైజ్డ్ డీలర్స్: ఎర్ ఫ్రిజ్
కోమలలాడ్జి ప్రక్కన, జొన్నలగడ్డవారివీధి,
నెల్లూరు - 524 001
PHONE: 5838.


## స్మృత్యంజలి



జననం: 21-6-1927

మా తండ్రి
**శ్రీ ఆల్లీపురం చెంచురామయ్యగారు**
3-5-85 తేది శుక్రవారం రాత్రి 4 గంటలకు పరమపదించిరి వారి ఉత్తర క్రియలు
**15-5-85 తేది బుధవారం**
నెల్లూరు సుబేదారుపేటలో మా స్వగృహమున జరుగును.
వారి పవిత్రాత్మకు శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తూ
కుమారులు : శాయిప్రసాద్, మల్లిఖార్జునరావు, శాయికృష్ణ,

కుమార్తెలు, అల్లుళ్ళు :
విజయలక్ష్మి - బొమ్మి రాఘయ్య
రాజేశ్వరి - పిగిలం రాఘవయ్య
ఆదిశేషమ్మ - కందల నారాయణరావు
లక్ష్మీప్రసూన - పి.జి. మునికృష్ణయ్య
మంజుల - చేపూరు సూర్యప్రకాశ్
-మనుమళ్ళు - మనుమరాళ్ళు

# మూసలోనుండి వచ్చే మట్టిబొమ్మలు మనచిత్రాలు!

తెలుగు చలనచిత్రసీమ భావదారిద్ర్యానికి పుట్టినిల్లు. మూసధర్మాన్ని వదిలించలేని నిర్మాతల నిరీక్షణం, ఫార్ములా వలయంలో కొట్టుకుపోయే గొర్రెదాటు తత్వం, సెంటిమెంట్ల బంధాలనుంచి విముక్తికాలేని బలహీన మనస్తత్వం పరిశ్రమలో భావదారిద్ర్యాన్ని పెంచి పోషించి, ముద్దిస్తున్నాయి.

ఇప్పటిదికాదు. ఈ అవాంఛనీయ ధోరణి. అసలు శ్రీకృష్ణ చలనచిత్ర పోటీపడి నిర్మించినరోజులనుంచే పరిశ్రమ తప్పటడుగులు వేస్తుకొంటూంది. ముఖ్యంగా వ్యక్తోత్సవం జరుపుకున్న నాటికీ పరిశ్రమ ఈ పోకడనుంచి మాత్రం బయటపడలేకపోతూంది.

తెలుగుచిత్రాల విజయపరంపరలు "సీజన్"వారీగా వుంటాయి. ఎవరైనా ఒక నిర్మాతో, దర్శకుడో తెగించి, తనకుతాను ధైర్యం చెప్పుకొని ఒకకొత్త తరహాచిత్రం తీసి, అది విజయవంతమైతే చాలు-నిర్మాతలందరూ హోల్మొత్తంగా పోలోమని అమూనకోవంలోపడుతున్నారు. పాతకాలంలో చిత్రాలు మూడేకాలు పౌరాణికాలు, జానపదాలు, సాంఘికాలు... తళుకుబెళుకులు, నటీనటులు, పైపై మెరుగులతప్ప ఈచిత్రాలన్నీ ఒక కోవలోవే వచ్చేవి.

'దసరాబుల్లోడు' వచ్చి ద్యూయెట్లకు ప్రాణంపోశాడు. ఆతర్వాత తప్పిగంతులే ప్రధానంగా ఎన్నిచిత్రాలు వచ్చాయో చెప్పలేము.

తాతా మనవడు, పీకలేని ఆ దరి చిత్రాలలో కొత్తదనం ప్రయోగించేశారు. అది విజయవంతం కావడంలో అందరూ దానికి మళ్ళుకున్నారు. జీవనతరంగా లలో నవలాచిత్రాలు కొన్నాళ్ళు రాజ్యం చేశాయి.

ఇటీవలి శంకరాభరణం చూస్తేచాలు: అది ఎన్ని సంగీత ప్రధానచిత్రాలకు జన్మనిచ్చిందో అందరెరిగిన సత్యమే.

హాస్యప్రధానంగా ఏమండోయ్ శ్రీవారు పరిశ్రమైంది; కొన్నాళ్ళు అటువరుగులు పెట్టాడు. జంధ్యాల, రేలంగి నరసింహారావు ఒకరికొకరు పోటీలుపడి కాల్పుడా కాపీలుతీశారు.

విప్లవంమార్కు-పార్ములాలో మాదాం

డోలేంద్ర

రంగారావు పక్కనపీట్ల మనకు తెలియనివి కావు.

ఎవరో ఒకరు ప్రయోగించి, పైకి తెచ్చిన మూసకథలుతప్ప, స్వయంగా సృజనాత్మకంగా, నూతన కథాంశాలను చిత్రవస్తువులుగా తీసుకోవాలనే ఆలోచనే మననిర్మాతలు, దర్శకులలోకల్గడం లేదు. ఇప్పుడొస్తున్న ఏరెండు చిత్రాలు చూసినా ఈసంగతి సుస్పష్టమౌతుంది. ఈతప్పు ప్రేక్షకులదిమాత్రంకాదు, కొత్తదనాన్ని కాంక్షించటంలో, ఆదరించటంలో తెలుగుప్రేక్షకులు ఎప్పుడూ ముందువిలుస్తారు. కానీ ప్రేక్షకులలోని కళాతృష్ణతీర్చటంలో దర్శకులే విఫలమవుతున్నారు.

పేర్లమోజామాని రాదాలు. మనపారిగ్రామికుల దారిద్ర్యం అర్థం చేసుకోడానికి, తెనె నవరూ, మూగమనసులు ఒకరకంగా వచ్చాయి; దొంగ రాముడు, జందరాముళ్ళసంగతి సరేసరి. ఇంకా వెనక్కుపోతే రాజకోటరహస్యానికి, రాజపుత్ర రహస్యానికి తేడా నే తెలిసేదికాదు. ముందుకువస్తే అడగాడు, వేటగాడు, బొగ్గాడు....'గాడు' అనిపించుకోనిదే చిత్రం సక్సెస్ కాదనే మూఢ నమ్మకం రాజ్యంచేసింది. ఇటువంటి సాదృశ్యాలు పరిశ్రమలో ఎన్నో ఎన్నెన్నో....?

ఇతర భాషాచిత్రాలతో పోల్చుకున్నా మనం యీ విషయంలో ఎంతో వెనుకబడివున్నాం. బెంగాలీభాషలో వెలువడే ప్రతిచిత్రమూ, కొత్తతరంగానే వుంటుంది. తమిళంలోకూడా ఇటీవల సృజనాత్మకమైన చిత్రాలు వస్తున్నాయి. తెలుగువారి దౌర్భాగ్యమేమో. కథమారదు, కథనం మారదు, పాటలరాగం మారదు, ఆఖరుకు ఔట్‌డోర్ లొకేషన్లుకూడా మారవు. అంతా మూసలోనుంచి తీసిన మట్టి బొమ్మలే!

నిత్యజీవిత వాస్తవాలను: చారిత్రక సంఘటనలను, ఉద్యమాలను, సాంఘిక సమస్యలను కథావస్తువుగా తీసుకొని చిత్తశుద్ధితో చిత్రాలనిర్మించే దర్శకులు రానంతకాలం ఈ దౌర్భాగ్య పరిస్థితి తప్పదు.

——

సమస్య పాతదే-
కాని రాజాచంద్ర దర్శకత్వంలో
కొత్తదనం పొందిన చిత్రం

# ఓ తండ్రి తీర్పు

ఎక్కడో ఎప్పుడో తప్పితే ఎక్కువగా కొడుకులు పెద్దవాళ్ళు అయిన తర్వాత ముఖ్యంగా వివాహమైన తర్వాత తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తుంటారు. తల్లిదండ్రులకు తిండిపెట్టడంగూడా కష్టపడే కొడుకులున్నారు. ఇంటినుంచి బైటకు గెంటబడ్డ తల్లిదండ్రులూ వున్నారు. ఇలా కొడుకులు కోడళ్ళ నిర్లక్ష్యానికి గురై అనాథల్లా బాధలుపడే వయసు వాలిన తల్లిదండ్రులకు వారికిగా ఒక యిల్లుంటూ కల్పించి, వారుచేసే పనంటూ ఒకటి చూపించి, వారిచేతనైనంత వారు సంపాదించి, వారికి అందినంత వారి ఆహారం వారు తింటూ రోజూచస్తూ బ్రతక్కుండా చచ్చేంతవరకు హాయిగా కాలక్షేపంచేసే అవకాశాలు సమాజమూ, సర్కారువారు కల్పించటం ఎంతైనా అవసరం. అనాథ పిల్లలకు బాలసదనాలున్నట్టు వృద్ధులకు గూడా వుంటే స్వార్థపరులైన కొడుకుల కోడళ్ళ చేతుల్లో బలిపశువులు కాకుండా వుంటారు. ఈ ముఖ్యాంశాన్ని రాజాచంద్ర దర్శకత్వంలో తయారైన "ఓ తండ్రి తీర్పు" చెప్తుంది. అంతేకాదు బంధువులకంటె మిత్రులేమేలు; రక్తం పంచుకుని పుట్టిన సంతానంకంటె, చెంత చేర్చి నమ్మిన నౌకర్లె ఎంతోమేలు అని గూడా చెప్తుంది యీ చిత్రం.

రామచంద్రరావు (మురళీమోహన్) పేరుమోసిన మోటారు మెకానిక్. సీత (జయసుధ) అనే శ్రీమంతుల అమ్మాయి

సమీక్ష
❖
గ్రిద్దలూరు
గోపాలరావు

ఇతన్ని ప్రేమించి, సిరిసంపదలు వదలుకొని ఇతన్ని పెండ్లి చేసుకొని పేద యింట్లోకి మకాం మారుస్తుంది. వీరికికలిగిన రమేష్ సురేష్‌లను వారి రెండుకళ్ళుగా, రెండు చేతులుగా భావిస్తారు తల్లిదండ్రులు. రాత్రింబవళ్ళు కష్టపడి సంపాదించి కొడుకులను బాగా చదివిస్తారు. రమేష్ బ్యాంకిలో పనిచేస్తాడు. సురేష్ ఇంజనీరు పాసవుతాడు. చక్రధరరావు

—కొరవ 11 వ పేజీలో


## Matrimonial - Bride Wanted

Wanted a good looking girl from a decent Reddy family for a divorced Reddy Boy from a respectable family aged about 35 years, well educated and well settled in business and residing at Nellore. No dowry. Minimum education is enough. Correspondence will be kept strictly confidential

Please write to : Box No. 278
ZAMIN RYOT, NELLORE – 524 001






మహికో విత్తనాల విశిష్టతలు:
★ వంశ శుద్ధత-అత్యంత నాణ్యమైన మూల విత్తనాల నుండి ఉత్పత్తి చేయబడినవి. ★ భౌతిక శుద్ధత. ★ మొలకల అధికత. ★ శక్తివంతమైన పెరుగుదల. ★ శిలీంధ్ర నాశినులు మరియు క్రిమి కీటక నాశినులతో శుద్ధి చేయబడినవి. ★ నిపుణుల పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేయబడి నిరంతర మరియు పరీక్షల తర్వాత మంజూరు చేయబడినవి.

Quality Seed
mahyco®
Seed

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లిమిటెడ్ పో బాక్స్ నెం. 27, సర్దార్ పటేల్ రోడ్, జాల్నా-431 203.



ముస్తాబులో మార్పు!

సరిక్రొత్త ఆకర్షణీయమైన సీసాలలో




లోధ్ర

బాధారహిత ప్రకృతి సిద్ధమయిన ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.

ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: ____________________
విలాసము: ____________________
____________ PIN ______

ఏజంట్లు:
సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్.
విజయవాడ - సికింద్రాబాద్

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

